## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ దిలీప్ బి.భోసలే

## మరియు

## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఎ. రామలింగేశ్వరావు

## ఎఫ్.సి.ఏ నెంబర్లు.76 మరియు 77/2015

**తీర్పు:** (తీర్పు వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ దిలీప్ బి. భోసలే)

పార్టీల మధ్యనున్న వివాదాలు వాళ్లు సమరస్యంగా పరిష్కరించుకున్నారని వాళ్ల తరపున విద్యావంతుడైన న్యాయవాది పేర్కొంటూ ఈ మేరకువాళ్లు ఒప్పంద పత్రం దాఖలు చేశారని అందులోని ఉన్న నిబంధనలు , ఒప్పంద షరతుల ప్రకారం డిక్రీ మంజూరు చేయాల్సిందిగా అభ్యర్ధించారు. ఆ ఒప్పంద పత్రం రికార్డులో స్వీకరించి గుర్తు కొరకు 'ఎక్స్' గా నమోదు చేయబడింది. అప్పీలుదారుడి తండ్రి మరియు ప్రతివాది కోర్టులో హాజరయ్యారు . తాము ఒప్పంద పత్రం పరిశీలించామని , అందులోని వివరాలు అవగతం చేసుకున్నామని వాళ్లిద్దరూ వివరించారు.ప్రస్తుతం యూయస్ఏలో ఉన్న తన కొడుకు కూడా ఈ –మెయిల్ ద్వారా తనకు పంపిన ఒప్పంద పత్రం చూడ్డం జరిగిందని మరియు ఒప్పంద పత్రములోని నిబంధనలు , ఒప్పంద షరతుల ప్రకారం అప్పీళ్లు పరిష్కరించడానికి సమ్మతి తెలియపర్చడని అప్పీలుదారు తండ్రి కోర్టుకు నివేదించాడు.

హిందూ వివాహ చట్టం , 1955 (సంక్షిప్తంగా 'చట్టం')లోని సెక్షన్ 12 ప్రకారం వివాహం రద్దు కోసం దాఖలు చేసిన ఓపి . నెం. 285/2012ను చట్టంలోని సెక్షన్ 13 బి కింద పరస్పర సమ్మతితో విడాకులపిటిషన్ గా పరివర్తించడానికి తమను అనుమతించవలసిందిగా ఒప్పంద పత్రంలో అభ్యర్ధించారు . అంగీకరింపబడినట్లు గాని పరస్పరం కలసి ఉన్న పార్టీలు జనవరి 2012లో విడిపోయారు . ఇక అప్పట్నుంచి వాళ్లు కలసి ఉండడమన్నది జరగలేదు . వాళ్లు పరస్పరం చేసుకున్న ఆరోపణలు ఉపసంహరించుకున్నారు . ఈ నేపథ్యంలో , అప్పీలుదారు మరియు ప్రతివాదులు ఎట్టి పరిస్థితిల్లోనూ ఒకరికొకరు అన్యోన్యంగా చేరువకాలేరని, ఓ.పి.నెం. 285/2012ను ఒప్పంద పత్రములో పేర్కొన్న విధంగా పరస్పర సమ్మతితో విడాకుల పిటిషన్ గా మార్చుకునేందుకు మేము అనుమతిస్తున్నాము . ఆవిధంగా వివాహ రద్దు డిక్రీ పరస్పర సమ్మతితో చట్టంలోని సెక్షన్ 13 బి ప్రకారం విడాకులు డిక్రీగా అమలులో ఉంటుంది.

ఒప్పంద పత్రం పేరా 8లో పేర్కొన్న విధంగా పూర్తి ఆభరణాలు తనకు అందినట్లుగా ప్రతివాది –భార్య కోర్టులో అంగీకరించింది . అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది పూర్తి ఆభరణాలను కోర్టు సమక్షంలో ప్రతివాదికి అప్పగించాడు . ఒప్పంద పత్రంలోని పేరా 6 ప్రకారం తాను రూ .35,00,000/-కు డిమాండ్ డ్రాఫ్ట్ లు స్వీకరించినట్టుగా నిర్ధారిస్తూ ఆమె కోర్టుకు నివేదించింది.

అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రతివాది సెక్షన్ 498-ఎ ఐ.పి.సి. కింద దాఖలు చేసిన సి.సి.నెం. 609/2014 మరియు వరకట్న నిషేధ చట్టంలోని సెక్షన్స్ 3 మరియు 4 కింద దాఖలు చేసిన క్రిమినల్ పిటిషన్లు రద్దు చేయు నిమిత్తం ముందే అప్పీలుదారు ఈ కోర్టులో క్రిమినల్ పిటిషన్ నెం .11261/2014 మరియు 13506/2013 దాఖలు చేసుకున్నాడని నివేదించాడు.

ప్రతివాది తరపున విద్యావంతుడైన న్యాయవాది , తనకు అందిన సూచనల ప్రకారం , వాదనలను వినిపిస్తూ అతను మునుపే పైన పేర్కొనబడిన క్రిమినల్ పిటిషన్ లలో తన హాజరీ నమోదు చేసుకున్నాడని మరియు నేరం నుంచి విముక్తి లభించడానికి గానీ , ఏదైనా కావచ్చు , వివేక వంతుడైన సింగల్ జడ్జి ముందు అంగీకారం తెలియపర్చాడని విన్నవించాడు . అతని స్టేట్ మెంటుని నమోదు చేస్తూ ఆమోదించడమైనది .వివేకవంతుడైన సింగిల్ జడ్జి , పార్టీల మధ్య జరిగిన ఒప్పందానికి సంబంధించి , తగిన ఉత్తర్వులు జారీ చేయగలరని మేము విశ్వసిస్తున్నాము మరియు ఆశిస్తున్నాము.

అప్పీళ్లు తదనుసారంగా ఒప్పంద పత్రంలోని నిబంధనలు , ఒప్పంద షరతుల ప్రకారం పరిష్కరించడమైనది.విడాకుల డిక్రీని పరస్పర సమ్మతితో రూపొందించాల్సిందిగా రిజిస్ట్రీని ఆదేశిస్తున్నాము.

అప్పీళ్లలో దాఖలు కాబడ్డ వివిధ పిటిషన్లు ఏమైనా మిగిలి ఉంటే వాటిని కూడా పరిష్కరించడమైనది.

దిలీప్ బి. భోసలే, న్యాయమూర్తి

ఎ. రామలింగేశ్వ రావు, న్యాయమూర్తి

తేదీ. 09-03-2015